మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 22 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

- అధికారంలోకి రాగానే 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- ఏడాదికి 5 లక్షల ఇండ్లు ఇస్తున్నాం
- రాబోయే రోజుల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతాం
- నారాయణపేట ప్రజా పాలన ప్రగతి బాట సభలో సీఎం రేవంత్ రెడ్డి



# పన్నెండు నెలలలో..
# ఎంతో అభివృద్ధి చేశాం







**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కేవలం 12 నెలల్లో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఈ విషయంలో ప్రతిపక్షాలతో చర్చకు సిద్ధమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా పర్యటన సందర్భంగా దాదాపు 1000 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పక్ పల్లి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆడ బిడ్డలకు ఆలంబన ఇవ్వాలని దేశంలో ఎక్కడ లేని విధంగా నేడు మహిళా సమాఖ్యాల ద్వారా పెట్రోల్ బంక్ నడిపించుకునే విధంగా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 10 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల ప్రజలను విస్మరించిందని విమర్శించారు. తిరిగి ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేశాక ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసుకొని ఈరోజు నారాయణపేట నుంచి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. అవసరం అనుకుంటే నియోజకవర్గానికి 5 వేలకు పెంచుతామని పేర్కొన్నారు. హైదారాబాద్ రాష్ట్రానికి పాలమూరు జిల్లావాసి బూర్గుల రామకృష్ణ రావు తొలి ముఖ్యమంత్రి గా పనిచేస్తే దాదాపు 7 దశాబ్దాల తర్వాత తిరిగి పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందన్నారు. ఈ అవవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెనకబడ్డ ఈ పాలమూరు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటానని హామి ఇచ్చారు. పాలమూరు జిల్లా గుండా సంవత్సరానికి 811 టి.యం.సి ల నీరు పోతుంటే పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయకుండా జిల్లాను ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. పాలమూరు జిల్లా తెలంగాణ రాష్ట్రంలో లేదా అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, తుమ్మిళ్ల, ఆర్.డి ఎస్, కల్వకుర్తి, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా 10 ఏళు నిర్లక్ష్యం చేశారని ఎద్దేవా చేశారు. పైగా పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు నీళ్ల తరలించుకుపోయేందుకు అవకాశం కల్పించారని పరోక్షంగా మాజీ సీఎంకేసిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు మక్తల్, కొడంగల్, నారాయణపేట ప్రాజెక్టు నిర్మాణానికి 2014లో కోట్లాడి మంజూరు చేయిస్తే తనపైన ఉన్న కోపంతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా ఆపేశారని అన్నారు. ఇప్పుడు తన హయాంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.





ఉదండాపూర్, పాలమూరు రంగారెడ్డి, ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు, తాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు. లగ చర్లలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తే అడ్డుకున్నారని, పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసుకుంటే ఎందుకు అక్కసు వెళ్లగక్కుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం 12 నెలలు పూర్తి అయ్యిందని, భారాస ప్రభుత్వం చేసిన 10 సంవత్సరాల పాలన, కేంద్రంలో 12 సంవత్సరాల మోడీ ప్రభుత్వం

మిగతా 2లో

## కృష్ణానది వాటను తేల్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం ముందు
# కాంగ్రెస్ నేతలు దీక్ష చేపడతారా..?

- సాగునీటిపై సాకులు చెబుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ : 1200 కోట్లు కేటాయించలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం
- సాగునీటి ప్రాజెక్టులపై కేసులు వేసి.. ఇంటి గుట్టును రట్టు చేసిన ఇంటి దొంగలు తెలంగాణ కాంగ్రెస్ నేతలు
- విలేకరుల సమావేశంలోకాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** కృష్ణ నదిలో తెలంగాణ వాటను తేల్చాలని ప్రధాన మంత్రి కార్యాలయం ముందు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దీక్ష చేపడితే అందుకు బీఆర్ఎస్ పార్టీ నుండి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కృష్ణా నదిలో న్యాయమైన సాగునీటి వాటాను సాధించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంత ప్రయోజనాల కోసమే పని చేస్తున్నదని తెలంగాణ సాగునీటి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సాగునీటి కేటాయింపులపై ఉత్తి మాటలు తప్ప రైతుల ప్రయోజనం కోసం మాట్లాడటం లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. పాలమూరు బిడ్డను అంటూ గొప్ప ప్రసంగాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సాగునీటి విషయంలో పాలమూరు జిల్లాకు ఏమి ఒరగబెట్టారో చెప్పాలని 1200 కోట్ల రూపాయలు కేటాయిస్తే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి

మిగతా 2లో



## మహబూబ్‌నగర్ జిల్లాలో భారీగా
# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

- గతేడాది కన్నా 18 శాతం పెరిగింది
- తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారూఖి
- కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభం



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖి అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో విద్యుత్ శాఖ చేపట్టిన పనుల పురోగతిని శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది పీక్ డిమాండ్ 352 మెగా వాట్లు కాగా ఈ సారి 415 మెగా వాట్ల కు చేరిందన్నారు.ఇంత డిమాండ్ పెరిగినా ఎలాంటి ఓవర్ లోడ్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా గావిస్తున్నామన్నారు.

మిగతా 2లో

## ఎంతో అభివృద్ధి చేశాం

(మొదటిపేజీ తరువాయి)



పాలన పై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని, నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజల పై ఉందని అన్నారు. ఈ సభలో పాల్గొన్న రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆగష్టు 1, 2024 న సుప్రీం కోర్టు ఇచ్చిన సూచనల మేరకు 120 రోజుల్లో విజవంతంగా కుల గణన పూర్తి చేయడం జరిగిందని దానితో పాటు వర్గీకరణ పూర్తి చేసి అన్ని విధాలుగా వెనుకబడిన మాదిగ కులానికి 9.7 శాతం రిజర్వేషన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు మాత్రమే అవుతుందని ఈ 14 నెలల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేశామని తెలిపారు. 10 సంవత్సరాల పరిపాలన చేసిన గత ప్రభుత్వం 8 లక్షల కోట్లు అప్పు చేసి మరో 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు పెట్టి ఇచ్చిన హామీలు ఏమయ్యిందినని అడుగుచున్నారని అన్నారు. అభివృద్ధి విషయంలో వేదిక ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.అంతకు ముందు నారాయణపేట శాసన సభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డి, మంత్రులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నారాయణ పేట జిల్లాలో దాదాపు 967 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు 56 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వైద్య కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. 130 కోట్ల అంచనా వ్యయంతో వైద్య కళాశాల నూతన హాస్టల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ కు శంఖుస్థాపన చేశారు 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం, 40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల యూనిట్ కు శంఖుస్థాపన చేశారు 5.58 కోట్ల వ్యయంతో నిర్మించిన ధన్వాడ, నారాయణపేటలో నిర్మించిన రూరల్ పోలీస్ స్టేషన్ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. 1.23 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించే పెట్రోల్ బంక్ ను ప్రారంభోత్సవం చేశారు. 295 కోట్ల అంచనా వ్యయంతో తుంకిమెట్ల నారాయణపేట రోడ్, కోటకొండ మద్దూరు రోడ్ అభివృద్ధి పనులు, అప్పక్ పల్లి గుండిమాల్ రోడ్, మద్దూరు లింగాల్ చెడ్ రోడ్‌లలో హైలెవల్ బ్రిడ్జీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 193 కోట్ల నిధులతో గుల్బర్గా కొడంగల్ , రావులపల్లి మద్దూరు, కొస్గి దౌల్తాబాద్ రోడ్డు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. రూ.12.70 కోట్ల నిధులతో నారాయణపేట నియోజకవర్గ పరిధిలో సి.ఆర్.ఆర్. రోడ్లకు శంఖుస్థాపన చేశారు 7 కోట్లతో మరికల్ లో నిర్మించిన మండ్లపరిషత్ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డి.జి.పి జితేందర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, , నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ 500 మెగావాట్లకు చేరినా సరఫరా అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో గృహ వాణిజ్య పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతున్నదని చెప్పారు.గత నెల ఏడాది కన్నా ఈ ఏడాది నూతనంగా దాదాపు 15 వేల మంది వినియోగదారులకు పెరిగారని మొత్తం 3.99 లక్షల వినియోగదారులు ఉన్నారని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద దాదాపు 1.29 లక్షల మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. డివిజన్ల వారీగా పెరుగుతున్న లోడ్ లకు తగ్గట్టు నూతన ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల విభజన చేశామన్నారు.సమ్మర్ ప్లాన్ లో భాగంగా జిల్లాలో అదనంగా 352 ట్రాన్స్ ఫార్మర్లు, 11, 11 కేవీ ఫీడర్లు, 7, 33 కేవీ ఫీడర్లు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ నగరానికే పరిమితమైన విద్యుత్ కాల్ సెంటర్ 1912 ను అన్ని జిల్లాలకు కూడా విస్తరింప చేసామన్నారు. విద్యుత్ అంతరాయాలు జరిగినపుడు వెంటనే పరిష్కరించేందుకు గాను అంబులెన్స్ తరహా %జు=ు (జుఎవతీస్త్రవ అషఎ =వంజూశీఅంవ ఎఋఎ) % అంబులెన్సు మాదిరి (ఇఆర్టి) ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం, వాహనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కోయిల్‌కొండ చౌరస్తా లోని టీడీ గుట్ట సబ్‌స్టేషన్‌లో కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎండి పర్యటనలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ డాక్టర్ నరసింహులు, రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పీవీ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ మార్గంలో జర్నలిస్ట్ యూనియన్లకు అతీతంగా ఏర్పాటుచేసిన నూతన ప్రెస్ క్లబ్ తాత్కాలిక భవనాన్ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీతో కలిసి రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమం అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో శాశ్వత ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుందామని అందుకు తాముకృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొండా సత్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు మనోహర్ గౌడ్, విశ్రాంత అధ్యాపకులు వెంకటయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, సిపిఎం నాయకులు వెంకట్రామిరెడ్డి, సిపిఐ ఎంఎల్ నాయకులు కాశీనాథ్, సిఐటియు నాయకులు బలరాం, మాజీ కౌన్సిలర్ మహేష్ లతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కోయిలకొండ నారాయణ రెడ్డి, రాజేష్, లొట్టి శ్రీనివాస్, నక్క శ్రీనివాస్, ఆనంద్ గౌడ్, రఘుగణప , పట్వారి శ్రీధర్ రావు, రమాకాంత్, మధు, రాజేష్ ఆకుల, యాదిగిరి ప్రవీణ్, శ్రీధర్, నర్సింలు, మోహన్ రాజ్, సురేష్, శంకర్, విష్ణు వర్ధన్, సంజీవ ప్రకాష్, తాకి, అర్షద్, సోఫి , రఫీ, పెద్ద బోయ శ్రీనివాస్, నవీన్, రవి శంకర్, కృష్ణ, హనుమంతు, ఆనంద్, భగవంతు రెడ్డి, నరసింహ, శ్రీధర్ సర్గం, సులిగెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట ప్రీమియం లీగ్ ఫైనల్ విజేత శివ డిజిటల్

### - రన్నరఫ్‌గా ఆర్ఆర్ఆర్ టీమ్ - ప్రేక్షకుల మన్ననలను పొందిన త్రిబులార్ టీమ్





**మదనాపురం మేజర్ న్యూస్ :** ఎట్టికేయలకు కొత్తకోట ప్రీమియం చివరి రోజు ముగిసింది. మొత్తం పది జట్లు పాల్గొనగా చివరిగా ఫైనల్ కు చేరిన శివ డిజిటల్ వర్సెస్ త్రిబుల్ ఆర్ టీములు వచ్చాయి ముందుగా బ్యాటింగ్ చేసిన త్రిబుల్ ఆర్ నిర్ణిత 16 ఓవర్లలో 14 పరుగులు చేసింది. రెండో ఇనింగ్స్ ప్రారంభించిన శివ డిజిటల్ టీం మొదటి ఓవర్ లోనే హైటెక్ వికెట్ కోల్పోయి కష్టాల్లో పడిపోయింది. 100% మ్యాచ్ కోల్పోయింది అనుకున్నారు అంతా చివరిగా ఉత్కంఠ బరమైన మ్యాచ్లో హరీష్ , వీరోచిత ఇన్నింగ్స్ ఆడి జట్టుకు రెండు బంతులు మిగిలి ఉండగానే వరుస సిక్సర్లతో శివా డిజిటల్ కు ట్రోఫీని అందించారు. ఫైనల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు హరీష్ పొందాడు. అదేవిధంగా ఓవరాల్ మేన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ అవార్డు త్రిబుల్ ఆర్ టీం రఘు గౌడు కు దక్కింది. ఉత్తమ బౌలింగ్ ప్రదర్శన కేపీఎల్ లో బావర్చి రైడర్స్ ప్రశాంత్ కు దక్కింది. క్రీడాకారులు ఎంతో స్ఫూర్తితో ఈ కేపీఎల్ లో ఆడారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవినాథ్ రెడ్డి, డాక్టర్ ఇల్లూరి హరిన్ రెడ్డి చేతులమీదుగా మొదట రెండవ బహుమతులు అందజేశారు. కొత్తకోట పట్టణానికి క్రీడాకారులకు మంచి శుభవార్త ఎమ్మెల్యే అందించారు. క్రీడాకారుల, రాజకీయ నాయకుల అభ్యర్థులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. యువకులు మొత్తం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ హరిన్ రెడ్డి మొదట విజేత మనీ ప్రైస్ 1.00.000 రూపాయలు రెండవ ప్రైస్ 50000 వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపురం మండల మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, సి డి సి చైర్మన్ గొల్ల బాబు, మాజీ జెడ్పిటిసి పి జె బాబు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, ఆరోగ్య క్రికెట్ క్లబ్ వ్యవస్థాపకులు శేఖర్ గౌడ్, ఫ్రాంచెజ్ ఓనర్స్ మరియు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరునీ సన్నిధిలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శారద రెడ్డి దంపతులు

### - పాదయాత్రగా వెళ్లే స్వాముల కోసం కొనసాగుతున్న మేఘరెడ్డి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీశైల క్షేత్రం ఉత్తర ద్వార సన్నిధి ఉమామహేశ్వర సన్నిధిలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 21 సంవత్సరాలుగా శివమాల ధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్న ప్రసాద ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్ప అభిషేకాలు నిర్వహించారు అన్నప్రసాదాన్ని తీసుకువచ్చి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు అమ్మవారికి కుంకుమార్చన చేశారు ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మెగా రెడ్డి దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదాలు అందించారు అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని దంపతులకు ఇద్దరు స్వయంగా వడ్డించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వితమైనదని, ఆలయంలోని శివయ్యను అభిషేకిస్తే అనుకున్న కోరికలను నెరవేరుతాయని ఆది నుంచి ప్రతీది ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు శివరాత్రి ముందు ఈ క్షేత్రం భక్తులతో కిటికీటలాడుతుందని, ఇక్కడ గత 21 సంవత్సరాలుగా వచ్చిపోయే శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేతలు దీక్ష చేపడతారా..?

(మొదటిపేజీ తరువాయి)

అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఉపయోగం లేకుండా పోయిందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రములో ఉన్న సాగు నీటి మంత్రి ఉత్తమ్ కుమార్ సాగు నీటి విషయంలో జరుగుతున్న అన్యాయం పై మాట్లాడకుండా ఉత్తి మాటలు మాట్లాడుతున్నారని తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం సాగు నీటి అన్యాయం పై మాట్లాడాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హితువు పలికారు. శుక్రవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రము లో సాగునీటి విషయంలో తెలంగాణ కు తీరని అన్యాయం చేశారని ప్రాజెక్టు లను మొదలు పెట్టి పూర్తి చేయకుండా కేవలం ఆంధ్రలో మాత్రం ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నార న్నారు. సాగునీటి విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని అప్పటి ఉద్యమ నాయకుడు, మాజీ సిఎంకెసిఆర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి గ్రామ గ్రామాన తిరిగి అందరిని ఏకం చేసి తెలంగాణ రాష్టంను తీసుకుని రావడం జరిగిందని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులన్నిటిని పూర్తి చేయడం తో పాటు కాలేశ్వరం నిర్మించి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను చివరి దశ వరకు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. వందల టి ఎం సి ల నీళ్లు నిల్వ చేసుకునేలా ఉమ్మడి రాష్టము లో ఆంధ్రాలో నిర్మిస్తుంటే తెలంగాణ లో ఎమ్మెల్యే లు, మంత్రులుగా ఉన్న నాయకులు కండ్లు అప్పగించి చూస్తూ తమ పదవులు ఎక్కడ పోతావో అని మౌనంగా ఉన్నారే తప్ప ఒక్కరు కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రముగా ఏర్పాటు అయిన తరువాత నది జలాల వాటా తెల్చాలని అప్పటి సి ఎం కేసిఆర్ పలుమార్లు కేంద్రానికి లేఖలు రాసిన రెండు మూడు నెలల్లో తెల్చే నీళ్ల వాటాను తేల్చకుండా గడిచిన 10 ఏండ్లుగా నానా బెట్టుకుంటూ వచ్చిందన్నారు. నది జలాల వాటాను తేల్చని కేంద్రం ను ఏమి అనలేక గత పాలకుల నిర్లక్ష్యం అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నమన్నారు. నది జలాల వాటా ను తేల్చక పోతే కేంద్రం పై యుద్ధం చేస్తా అని సి ఎం రేవంత్ రెడ్డి అంటున్నారు కదా తెలంగాణ ప్రజల తరుపున ప్రతిపక్ష హెూదా లో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు తెలుపుతుందని దీక్షలు, పోరాటాలు చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నామన్నారు విలేకరుల సమావేశంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ వాటి శ్రీధర్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు బి లక్ష్మయ్య పి రమేష్ గౌడ్ నాయకులు కర్రి స్వామి మాజీ జెడ్పిటిసిలు రఘుపతి రెడ్డి కృష్ణ నాయక్ ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇప్పటూర్‌లో టీబి క్యాంప్




**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ,టీబి నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్‌ల ఆదేశానుసారం నవాబుపేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నవాబుపేట్ మండలపరిధిలోని ఇప్పటూర్ గ్రామంలో ఏసిఎఫ్(క్షయ నిర్ధారణ పరీక్ష)ఎక్స్- రే క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో మొత్తం 72మందికి పరీక్షించి అందులో 43మందికి, ఎక్స్ రే తీయడం జరిగింది, 16మందికి కళ్ళే పరీక్ష, 6 మందికి నాట్ పరీక్ష చేయడం జరిగిందని, టీబి సూపర్వైజర్ శ్రీనివాసులు, బాలరాజ్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సూపర్వైజర్ జయశీల, హెల్త్ అసిస్టెంట్ శరభలింగం, ఎస్టిఎల్ఎస్ రాజు, ఎల్టి భాస్కర్, స్థానిక ఏఎన్ఎం వసుంధర, ఎక్స్ రే టెక్నీషియన్ కృష్ణ, స్వాతి స్నేహిత,ఆ శా కార్యకర్తలు యాదమ్మ, జ్యోష్ణ, లత, ఇప్పటూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సతీమణి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండలం పరిధిలోని నందిన్నె చెందిన చిన్న వీరేష్ తండ్రి వెంకటన్న కు చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 30,000 వేల రూపాయల చెక్కును అందజేశారు. మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదు

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ లకు సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో కొత్తగా మహిళా గ్రూపులను ఏర్పాటు చేయాలని, మహిళా గ్రూపులకు బ్యాంకుల ద్వారా తీసుకునే లోన్లను వెంటనే మంజూరి అయ్యే విధంగా చూడాలన్నారు, శ్రీనిధి లోన్లకు అర్హత కలిగిన వారికి వెంటనే లోన్లు వచ్చే విధంగా చేయాలని సూచించారు, తడి చెత్త, పొడి చెత్త లను వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ ఆటోలకు అందించే విధంగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, రిసోర్స్‌పర్సన్‌లు ఎవరైనా విధులు సక్రమంగా నిర్వహించకపోతే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ సమావేశంలో మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, ఉన్నారు.

## రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శివ స్వాములకు అల్పాహారం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం శివమాల ధరించి శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న కర్ణాటక కు చెందిన మరియు ఇతర స్వాములకు అల్పాహారం పండ్లను పంపిణీ చేశారు. తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులు ఉస్మాన్ వెంకటేష్, గౌరవ అధ్యక్షులు ఆశు కాజ మియా, గౌరవ సలహాదారులు ముస్తాక్, ప్రధాన కార్యదర్శి చందు, జహంగీర్, ముఖ్య సలహాదారులు శ్రీనివాసాచారి, కోశాధికారి అఖిల్ బురాన్, అక్బర్, నిరంజన్, అశోక్, అజ్జు, చాన్మియా, అజ్జు,షౌకత్, హరి సింగ్, శివ, మీడియా ఇంచార్జ్ అన్వర్, లక్ష్మయ్య, శంకర్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు,రవాణా, వైద్య ఆరోగ్యం,విద్యుత్,పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో 8,341 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 4,057, సెకండ్ ఇయర్ 4,284 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్,ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు, డిఎస్పీ మొగలయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిద్దప్ప,విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు,ఆర్టీసీ అధికారి శ్రీనివాస రెడ్డి, విద్యా శాఖ శ్రీనివాస, పోస్టల్ అధికారి అయూబ్ ఖతీబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవ వేడుకలు

### - ఘనంగా "మౌన మొగ్గలు" పుస్తకావిష్కరణ



**పాలమూరు మేజర్‌న్యూస్ :** తెలుగుభాషను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, తెలుగు, ఉర్దూ శాఖలు, పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువ కవయిత్రి ఎన్.మౌనిక రచించిన "మౌన మొగ్గలు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో మన తెలుగుభాష కనుమరుగైపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థిని మౌనిక రాసిన మౌన మొగ్గలు బాగున్నాయని, ఇతర ఆమెను స్ఫూర్తిగా తీసుకుని రచనలు చేయాలన్నారు. ప్రముఖ న్యాయవాది, రచయిత బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ నేడు మహిళాలోకం చదవడానికి ప్రధానకారణం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె వారసత్వాన్ని నేటి విద్యార్థినులు కొనసాగించాలన్నారు. ఆంగ్లభాష మోజులో పడి మన తెలుగుభాషను నిర్లక్ష్యం చేయడం వల్ల మన ఉనికిని కోల్పోతున్నామని,ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై మమకారం పెంచుకోవాలన్నారు. గ్రంథావిష్కర్త, ప్రముఖ కవి, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన మాట్లాడుతూ తెలుగుభాషలో కవిత్వం రాయడం వలన తెలుగుభాషను సంరక్షించుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కవిత్వం రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో "మొగ్గలు" సృష్టికర్త, పాలమూరు సాహితి అధ్యక్షులు డా. భీంపల్లి శ్రీకాంత్, పాలమూరు యువకవుల వేదిక జిల్లా అధ్యక్షులు బోల యాదయ్య, కళాశాల ఉప ప్రధానాచార్యులు డా.పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డా.శ్రీదేవి, తెలుగు శాఖాధ్యక్షులు డా. నాగులవరం లక్ష్మీనరసింహారావు, ఉర్దూ శాఖాధ్యక్షులు డా. మహమ్మద్ అహ్మద్, తెలుగు శాఖ విభాగం అధ్యాపకులు సునీత, హేమలత, ప్రభాకర్, శ్రీకృష్ణుడు, లింగమయ్య, డా.సయ్యద్ అస్మా పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఏర్పాటు అభినందనీయం : ఎంఈఓ శంకర్ నాయక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రంథాలయ ఏర్పాటు అభినందనీయమని కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ అన్నారు. జీడిపల్లి తండా ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా దాతల సహకారంతో గ్రంథాలయ ఏర్పాటు కార్యక్రమ నిర్వహించారు. మార్చాలా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు కృష్ణారెడ్డితో కలిసి గ్రంథాలయాన్ని ఎంఈఓ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మంచి కార్యక్రమం చేపట్టారని అభినందించారు, దాతలు సమ్మకూర్చిన పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, అదేవిధంగా ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ పాఠశాల అభివృద్ధికి 2000 రూపాయలు అందించారు, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిమ్లా నాయక్, 1000లు పాఠశాల అభివృద్ధికి అందజేశారు, కల్వకుర్తి ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి, జెమిని న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన కళ్యాణ్ సమకూర్చిన ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రఘురామ్, సి ఆర్ పి బిక్య తదితరులు ఉన్నారు.

## బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం : డిఇఓ రమేష్ కుమార్





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యమని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న బోధనా విధానాన్ని, మెనూపరిశీలించారు. ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు, అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు, కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. కేజీబీవీ 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను డిఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీల యొక్క లక్ష్యమని డిఇఓ చెప్పారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. కేజీబీవీ విద్యార్థులతో ముచ్చటిస్తూ, రానున్న ఇంటర్ పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా సిద్ధం కావాలన్నారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు, కేజీబీవీలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను ఆయన పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని తదితరులు ఉన్నారు.

## ఒలింపియాడ్‌లో వివేకానంద విద్యార్థుల విజయకేతనం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల పట్టణంలోని వివే కానంద హై స్కూల్ విద్యార్థులు ఇండియన్ బ్రిలి యంట్ ఒలింపి యాడ్‌లో విజయకేతనం ఎగుర వేశారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ ఎక్సమ్‌కు వివిధ జిల్లాల నుంచి సుమారుగా 20 వేల మంది విద్యార్థులు హాజరు కాగా వివేకానంద పాఠశాలకు చెందిన మాస్టర్ విజయ నర్సింహా (10వ తరగతి), బేబీ కృతిక (5 వ తరగతి) లు జిల్లా టాపర్స్ నిలిచారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రాజోలి, పాఠశాల కరెస్పాండంట్ వాసు దేవోజు విజేతలు గా నిలిచిన విద్యార్థులను సన్మానించ డంతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. పాఠశాల డైరెక్టర్లు చెన్నప్ప, తిరుపతి రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐజ జాతరలో పొట్టేళ్ల భీకర పోరు, అంతర్రాష్ట్ర పొట్టేళ్ల బలపదర్శన

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ కేంద్రంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున అంతర్రాష్ట్ర పొట్టేళ్ల బల ప్రదర్శన జరిగింది. ఈ బల ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో పొట్టేలు బల ప్రదర్శనలో పాల్గొన్నాయి. అనంతరం గ్రామ పెద్దలు పొట్టేళ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి అంతరాష్ట్ర పొట్టేళ్ల పందాల విజేతలు వివరాలు ఇలా ఉన్నాయి మొదటి బహుమతి 50000 రూపాయలు డల్ల నర్సింలు సుల్తాన్ పొట్టేలు ఐజ వారివి, రెండవ బహుమతి 35000 రాజావలి కిల్లర్ గ్రూప్ హైదరాబాద్ వారి పొట్టేలు, మూడో బహుమతి 20000 ఎం జె గ్రూప్ హైదరాబాద్ , నాలుగో బహుమతి 10000 క్రైమ్ మేకర్స్ గ్రూప్ హైదరాబాద్ వారి పొట్టేలు బహుమతులు గెలుపొందాయి. ఈ బహుమతులను గ్రామ పెద్దలు అందజేశారు. పొట్టేళ్ల బలపదర్శనలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు వారికి ఆలయ కమిటీ వారి తరఫున మరియు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దేవన్న రాష్ట్ర ఓబిసి కార్యదర్శి కాంగ్రెస్ శిక్షావలి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మధు బుడగ జంగాల అశ్వ.మారెప్ప ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాలకూరి సోమనాథుడు, పంప, వేమన, సుమతి, నన్నయ, నీతి పద్యాలు, జానపద గీతాలు తెలుగు భాష మాధుర్యాన్ని, ఔన్నత్యాన్ని తెలియజేసే పాటలు, దేశభక్తి గీతాలు ఆలపించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని, రచయిత, కవుల గురించి వివరించి, తెలుగు భాష గురించి శ్రీకృష్ణదేవరాయలు గొప్పగా పొగిడిన దేశభాషలందు తెలుగులెస్స వాక్యాన్ని మనమంతా గర్వంగా చెప్పుకుంటూ మన తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులు అంత తెలుగు భాషలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సీ.తిరుపతి తెలుగు అధ్యాపకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిశ్చంద్ర, రమేష్ గౌడ్, నర్సోజి, లింగప్ప, బాలరాజ్, లక్ష్మీకాంత్ రెడ్డి, జహంగీర్, మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సభావత్ శ్రీనివాస్ నియామకం.



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రలోని సింగమ్మగూడ తాండ వాసులు, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్.బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సభావత్ శ్రీనివాస్‌నాయక్‌కి నియమించారని ప్రకటిస్తూ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ పత్రికా ప్రకటన చేసారు. ఉపాధ్యక్షులు గా నియమితులైన సభావత్ శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మిషన్ భగీరథ పైపులను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని 23, 35 వార్డులలో మిషన్ భగీరథ పైప్ లైన్లను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి. ఆయన మాట్లాడుతూ. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మంచి నీరు అందిస్తామని చెప్పి మిషన్ భగీరథ పేరిట రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితం మొదలెట్టడం జరిగింది. ఈ మిషన్ భగీరథ లో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ స్కీం పేరిట నిధులు కూడా ఇవ్వడం జరిగింది. కొత్తలైన్‌లు వేశామని చెబుతున్న మిషన్ భగీరథ సిబ్బంది ఇంటింటికి కొత్త కనెక్షన్ లు ఎందుకు ఇవ్వలేక పోతున్నారో సమాధానం చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి ప్రశ్నించారు. స్థానిక సంస్థల పదవి కాలం పూర్తయ్యి సంవత్సరం కాలం ముగిసింది కాబట్టి మిషన్ భగీరథ సిబ్బంది ఆడింది ఆట పాడిందే పాటగా మారింది ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని. గ్రామాల్లో కానీ,పట్టణాల్లో కానీ కొత్త, కొత్త కాలనీలు తయారవుతున్న అక్కడి మౌలిక సదుపాయల్లో ముఖ్యమైన నీటి వ్యవస్థను అందించలేక పోతున్న మిషన్ భగీరథ వ్యవస్థ ఎందుకని. మిషన్ భగీరథ ను మొదలెట్టారు కానీ దాన్ని పూర్తి స్థాయిలో వ్యవస్థను ఏర్పాటు చేయక పోవడంతో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి నిర్వహణ లోపాలు రోజు రోజుకు పెరుగుతూ పోతున్నాయి. జోగులాంబ జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ అధికారుల అలసత్వం వలన ప్రజలకు ఏవైతే చేరువా కావాలో వాటన్నింటినీ నిర్వీర్యం కావడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొత్త కనెక్షన్ లు ఫ్రీ గా ఇవ్వాలి. ఇప్పుడు కొత్త కనెక్షన్లకు వినియోగ దారుడే డబ్బులు పెట్టుకొని కనెక్షన్ లు తీసుకొనే పరిస్థితి వచ్చింది. కనెక్షన్ ల కోసం గుంతలు తవ్వితే వాటిని మూసేయ్యకుండా వదిలేస్తున్నారు అలా చేయడం వలన రోడ్లు దెబ్బతింటున్నాయి. రోడ్డు పక్కన వాల్స్ లీకేజీలను అధికారులు కన్నెత్తి చూడకపోవడం వాటి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. కొన్ని దగ్గర పైప్ లు లీకేజీ అవుతుండడం వాటి ద్వారా డ్రైనేజీ వాటర్ కలవడం వాటిని త్వరిగతిన వాటి లోపాలు సరిచేయడకపోవడం వలన ప్రజలు రోగాల బారిన పడిపోవడం జరుగుతుంది. రైతులు ఏదైనా కొత్త కరెంట్ కనెక్షన్ తీసుకెళ్లడంలో ఈ మిషన్ భగీరథ పైప్ లైన్ లు కనిపించక పోవడం వాటి హద్దు తెల్వక పోవడం వలన స్తంబాల కోసం జేసీబీ లతో గుంతలు తొగడం తో మిషన్ భగీరథ పైప్ లపై దోగడం తో పైప్ లు పలుగు తున్నాయి కాబట్టి వాటి హద్దులను పగడ్బంది చేయాలి. గ్రామ పంచాయతీ లకు,మున్సిపాలిటీ లకు వదలాల్సిన నీటిని ఎప్పటికప్పుడు వాటికి తగినంత నీటిని వదలడం లేదు అన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మిషన్ భగీరథ కోసం ఆ రోజు రైతులు వాళ్ళ పొలాల్లో కొంత భూమిని ప్రజల తాగునీటి అవసరాల కోసం త్యాగం చేస్తే వారి త్యాగాన్ని వృధా చేస్తున్నారు. మిషన్ భగీరథ లో ఉద్యోగస్తులను పెంచి పూర్తి స్థాయి 24 గంటలు 365 రోజులు పని చేసేటట్టు ఏర్పాటు చేయాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది. మొన్నటికి మొన్న ఐజ మండల హెడ్ క్వార్టర్ లో బస్టాండ్ ప్రాంతం లో అతి రద్దీగా ఉండే ప్రదేశం లో మిషన్ భగీరథలో లోపాన్ని సరిచేసి ఆ గుంతలు పూడ్చకుండా వదిలేశారు వాటి వలన ఆక్సిడెంట్ జోన్ గా మారి వాహనదారులకు, పాదచారులకు చాలా ఇబ్బంది కావడం జరుగుతుంది,దీనిపై స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోవట్లేదు అంటే వారి లోపాలను అర్థం చేసుకువొచ్చు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట కొన్ని కోట్ల రూపాయలు దండుకుంది నాసిరకం పైపులు వేసి కోట్ల రూపాయలు కూడబెట్టుకొంది అనేది వాస్తవం అందుకే ఈ రోజు నాసిరకం పైపులతో లీకేజీల సమస్య తీవ్రంగా మారి మిషన్ భగీరథ అస్తవ్యస్తంగా మారింది. రాజకీయాలను పక్కకుపెట్టి ప్రజా అవసరాలు తీర్చాలని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న జల్ జీవన్ నిధులు కూడా వాడుకొని ప్రతి ఒక్కరికి నిర్విరామంగా నిటిని అందించాలని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నామని ఆయన అన్నాడు. ఇప్పటికైనా మిషన్ భగీరథ సిబ్బంది తమ లోపాలను గమనించి సిబ్బందిని పెంచుకొని గ్రామ స్థాయిలో సమస్యలు తలెత్తకుండా లోపాలను సవరించుకోవాలని లేకపోతే జిల్లా బీజేపీ పార్టీ ద్వారా ప్రజల తరపున పోరాడుతాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బొటే,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, బలిగేరా శివారెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,బిజెపి నాయకులు డబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి,వాసు, భారతి తదితరులు ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు సైకిల్స్ ఇచ్చిన వ్యాపారవేత్త రామకృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐజ ఎస్సై



**ఐజ రూరల్ న్యూస్ :** ఐజ మండలం ఉప్పల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం రోజున సిందనూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మూలగుండం రామకృష్ణ వారు ఉప్పల క్యాంపు నుండి ఉప్పల గ్రామానికి రోజు పాఠశాలకు నడుచుకుంటూ వెళుతున్న పాఠశాల విద్యార్థులను చూసి మానవతా దృక్పథంతో 16 మందికి పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐజ ఎస్సై , ఐజ మండలం ఎంఈఓ డి. రాములు, ఉప్పల్ జిహెచ్ఎంసి ప్రధానోపాధ్యాయులు బలరాం, సిందనూరు మాజీ సర్పంచ్ నరసింహులు సత్య రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, భీమన్న, అంజన్న, వెంకటేశు బాబు, ఏక్లాస్ పురం మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, లక్ష్మన్న, తిమ్మారెడ్డి మాజీ ఎంపిటిసి కర్రన్న, మాజీ ఎంపిటిసి కృపానందం, ముఖ్య లాల్ గౌడు, మహేష్, నరసిములు, వీరబాబు లతో పాటు పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవ సంబరాలు



**ఐజ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాలలో విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించిన అనంతరం కార్యక్రమాన్ని స్కూలు యాజమాన్యం కరస్పాండెంట్ మల్లికార్జున్ సార్ మరియు ప్రధానోపాధ్యాయురాలు సుజాత నూతన టీచర్లను అభినందిస్తూ ప్రోత్సహించారు. విద్యార్థుల్లో కలెక్టర్ గా ఈశ్వరి, డీ.ఈ.వో గా అఖిల్, ఎం.ఈ.ఓ గా సృజన, కరస్పాండెంట్ గా ఇర్షాద్, ప్రధానోపాధ్యాయురాలుగా గా వైష్ణవి మరియు ఉపాధ్యాయులుగా కేశవులు, ఐశ్వర్య,ఆఫ్రిన్, జోష్ణ, ఇందు, అమృత, కీర్తి, నానిరాఘవ, నితిన్, హర్షద్, బి.వినోద్, ఉదయ్, సంతోష్, విశ్వ సంకేత్, ప్రణయ్, నిఖిత, చందు, తనుజ, జుబేరియా, సౌమ్య, సంతోష్, విశ్వసంకేత్, బి.జస్వంత్, వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రవీణ్ పాల్గొని విద్యార్థులకు పాఠాలు బోధించి అలరించారు. అనంతరం కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సృజనాత్మకతతో కూడిన నైపుణ్యాలు అందిస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా అన్నదే మా పాఠశాల ప్రథమ కర్తవ్యం గా మేము పెట్టుకున్నామని అన్నారు. విద్యార్థులను కేవలం విద్యకు బానిసలుగా కాకుండా విద్య జీవితంలో ఎంత ఉపయోగకరంగా ఉంటుందో వారి వారి సొంత ప్రయోజనాలతో ఉపయోగకరంగా వారికి తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## బాధితులకు న్యాయం చేయకుంటే ఈనెల 24న సీఎం ఇంటి ముట్టడి

### -జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి జాతీయ రోడ్డు నిర్మాణంలో ఇండ్లు పోగొట్టుకున్న బాధితులకు న్యాయం చేయకుంటే ఈనెల 24న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కోసం నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో బలవంతంగా ఇండ్లను కూల్చిన రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు పరిహారం అరకొర ఇచ్చి బలవంతంగా ఇళ్ళను కూల్చి వేయడం దారుణమని బాధితులు నష్టపరిహారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 12 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు గా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఈయడమే తప్ప బాధితులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 24న చలో కొండారెడ్డిపల్లి ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ సీనియర్ నాయకులు విజయ్ గౌడ్ మండల నాయకులు నందిపేట భాస్కర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు, ప్యాడ్లు వితరణ



**లింగాల, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చెన్నంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు బోధకురాలు ఇన్చార్జి హెచ్ఎం సాయి జ్యోతి ఆధ్వర్యంలో దాతలు జీలుగుపల్లి గ్రామాని చెందిన ఆవని, వారధి చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రటర్ శివకుమార్ వితరణ చేసిన విద్యార్థులకు పలకలు,ప్యాడ్ల ను శుక్రవారం పంపిణీ చేశారు. విజయనగరం జిల్లా బండారు బాలానంద సంఘం వారి ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగింది. పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు సాయి జ్యోతి విద్యార్థులకు బహుమతులు బిస్కెట్స్, ఇవ్వడం జరిగింది. మూడో తరగతి విద్యార్థిని ఎస్.కావ్య శ్రీ 70 పద్యాలు నేర్చుకోవడంతో ఘనంగా సన్మానించారు.కావ్య శ్రీ హరీష్ ,పూజితలకు ప్రత్యేకంగా ప్రశంసాపత్రాలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి జ్యోతి, ఖదీర్ పాష, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ ఉత్సవాల పోటీలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రతిభా ఉత్సవాల పోటీలు మూడు, నాలుగు, ఐదు తరగతులకు జరపడం జరిగింది. మండలంలోని ఆయా పాఠశాలలో విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా అంశాలు కథలు చెప్పడం, చదవడం, రాయడం, స్పెల్లింగ్, డ్రాయింగ్, డ్రామా, నాటకం, క్విజ్, తదితరాంశాలలో విద్యార్థులు తమ ప్రతిభ పాట వాళ్లను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు మాట్లాడుతూ, వారిలోని నైపుణ్యాలను వెలికి తీస్తే విద్యార్థులు చాలా అద్భుతంగా తయారవుతారు అని తెలపడం జరిగింది. కార్యక్రమంలో ధరూర్ కాంప్లెక్స ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప రెడ్డి, మర్లబీడు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ శివ, మరియు రిసోర్స్ పర్సన్స్ చిరంజీవి నాయుడు, ప్రకాష్, రాజేష్, అస్లాం, మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి పాల్గొనడం జరిగింది. వివిధ విభాగాలలో, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

## ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్ హెడ్ గా జిల్లెల్ల ఆదిత్య రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్ హెడ్ గా నియామకం అయినట్లు తెలిపారు ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ చక్రవర్తి శుక్రవారం నియామక పత్రాన్ని డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి కి అందజేసినట్లు తెలిపారు ప్రస్తుతం ఆదిత్య రెడ్డి ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కుమారుడు నియామకం కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్ డాక్టర్ ఆదిత్య రెడ్డి 28 రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేయాలని జాతీయ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి సూచించారు తన నియమకానికి కృషిచేసిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఏఐసీసీ లోక సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఆది నాయకురాలు సోనియా గాంధీ ఎంపీ ప్రియాంక గాంధీ ఏఐపిసి చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి కి జిల్లెల్ల డాక్టర్ ఆదిత్య రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు

**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రయాగ్ రాజ్‌లోని పవిత్రమైన త్రివేణి సంగమం స్నానం పుణ్యఫలమని బిఆర్ఎస్ మండల యువ నాయకులు శివరాజ్ పాటిల్ అన్నారు. ఆధ్యాత్మిక మహా కుంభమేళా పురస్కరించుకొని గురువారం మండల బీఆర్ఎస్ నాయకులు ప్రయాగ్ రాజ్‌లో గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళాకు ఎంతో విశిష్టత కలదని, సంగమంలో స్నానమచారించడం ఎంతో అదృష్టమని తమ జీవితం ధన్యమైందన్నారు. సంగమ స్నానం ద్వారా ఆత్మ శుద్ధి తో పాటు పాపాల విముక్తి పొంది భక్తి ,మోక్ష మార్గాన్ని చూపిస్తాయని భక్తుల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో సోమనాథ్ గౌడ్, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, బసన్న గౌడ,సురేష్, భీమ్, తాయప్ప, మహదేవ్, మణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు నారాయణపేట జిల్లాలోని సింగారం %శ% రోడ్డు వద్ద రూ. 1.30 కోట్ల వ్యాయంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక పెట్రోలు బంకు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామన్నారు. మహిళలు తమ కాళ్ళపై నిలబడితే వారి కుటుంబంలోని పదిమందికి సహకరించే విధంగా ఉంటారని, వచ్చిన ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా తమ పిల్లల భవిష్యత్తుకు ఖర్చు చేస్తారని తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారా వారి కుటుంబం గౌరవంగా బతకడానికి ఉపయోగపడుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలు తేడా లేకుండా తెలంగాణ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో సహకారము అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలతో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు బ్యాంకు రుణాలను విరివిగా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 60 లక్షల మంది మహిళలు చేరినారని, రాబోవు రోజులలో కోటి మంది మహిళలను సంఘాలలో చేర్చే విధంగా మహిళా సంఘం అధ్యక్షులు కృషి చేయాలని కోరారు. ఐకెపి ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులు, 600 ఆర్టీసీ బస్సుల యజమానులుగా తయారు చేయడం జరిగిందన్నారు. దేశంలో మొదటిసారిగా సోలార్ పార్కుల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఒకే డ్రెస్ కోడ్ అమలు చేసే విధంగా వెయ్యి కోట్ల రూపాయలతో నాణ్యమైన రెండు జతల చీరలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. హైదరాబాదులోని శిల్పారామం లో మహిళా సంఘాల సభ్యులు రూపొందించిన ఉత్పత్తులను కార్పొరేట్ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునే విధంగా మూడు ఎకరాల స్థలంలో వెయ్యి కోట్ల రూపాయలతో ఆకర్షణీయమైన మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యాయాద వ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు భూమి పూజ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపి డీకే అరుణ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా అప్పక్ పల్లి లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ స్థానిక ఎమ్మెల్యే పర్ణిక శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. బి. దేవమ్మ ,భర్త నర్సింగ్ కు చెందిన స్థలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు భూమి పూజ చేశారు.ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క,రాష్ట్ర గృహ నిర్మాణ స్పెషల్ సెక్రటరీ వి.పి.గౌతం,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,మహబూబ్ నగర్ ఎం.పి.డి.కె.అరుణ, నారాయణ పేట శాసన సభ్యురాలు పర్ణికా రెడ్డి,మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీ హరి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్ల పల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి ఎల్లమ్మ సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** పేదల ఇలవేల్పు కొంగుబంగారంగా కొలిచే పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు కొడంగల్ నియోజకవర్గం పోలేపల్లి గ్రామంలో దర్శించుకున్నారు. 5 రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాలలో మూడవరోజు శుక్రవారం నాడు సిడే ఉత్సవం కనుల పండువ గా కొనసాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం లో వెలసిన పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని అధికారికంగా దర్శించుకోవడం మొదటిసారి కావడంతో ఆలయ నిర్వాహకులు దేవాలయ శాఖ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్లో మధ్యాహ్నం 12 గంటలకు పోలేపల్లికి చేరుకున్నారు. అనంతరం నేరుగా వాహనంలో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు, ఆలయ నిర్వాహకులు ముఖ్యమంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి దామోదర రాజా నరసింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి భక్తులకు అభివాదం చేస్తూ నారాయణపేట బహిరంగ సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకర్, నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, పోలేపల్లి నరసింహ, సింగర్ నరసింహ, సురేందర్ గౌడ్, ఆలయ చైర్మన్ జయరాం, దేవాదాయ కమిషనర్ తో పాటు తదితరులు ఉన్నారు.





## డాక్టర్ వృత్తి ఒక ఉద్యోగం కాదు%ౌ% ఒక బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీ లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎంపి డీకే అరుణ పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఎం ఎంపి మాట్లాడుతూ జిల్లలో మారుమూల ప్రాంతంలో మెడికల్, పారామెడికల్, నర్సింగ్ కాలేజీ ప్రారంభించుకోవడం సంతోషం మైన విషయమన్నారు గతంలో కేంద్రం తిరస్కరించినా.. మా మంత్రి, అధికారులు తీవ్రంగా ప్రయంత్నించి ఎనిమిది మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకొచ్చామని సిఎం అన్నారు మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం కాలేజీలో పూర్తి స్థాయి మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది వీటిని మీరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజమైన పేదవాడికి సంక్షేమం చేరినప్పుడే అభివృద్ధి జరిగినట్లు అని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారనీ మీ అవసరాలపై అవగాహన ఉన్నవారే మీ ఎమ్మెల్యేగా పర్ణికా ఉన్నారనీ అయన అన్నారు పేదలకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందాని డాక్టర్ వృత్తి ఒక ఉద్యోగం కాదు%ౌ% ఒక బాధ్యతనీ మీరంతా గొప్ప డాక్టర్లుగా రాణిస్తే రాష్ట్రానికి మంచి సేవలు అందించిన వరవుతారన్నారు యాభై ఏళ్లు ఇక్కడి ప్రజలకు సేవలందించిన చిట్టెం నర్సిరెడ్డి గారి పేరు ఈ కాలేజీకి పెట్టడం సముచితం అన్నారు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తున్నానీ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## అమ్మలాంటి మాతృభాషను మరువొద్దు : ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రపంచంలో ఎక్కడున్నా. ఎన్ని భాషలు నేర్చుకున్నా. అమ్మ లాంటి మాతృభాష ను మరువొద్దని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మూడుమాల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం అధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తరగతుల వారిగా విద్యార్థులు తెలుగు సంవత్సరాలు, కథలు ,అమ్మపాటలు ,మాసాలు, పద్యాలతో చిన్నారులు పలు రకాల ప్రదర్శనలతో సందడి చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అమ్మ భాషైనా తెలుగులో అందరూ రాయడం, చదవడం నేర్చుకుని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. తల్లి ఒడే బిడ్డకు తొలిబడిగా ప్రతి మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష అని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో పర భాషలు నేర్చుకున్న మన అమ్మ మాట మాతృభాషను మరవకుండా కాపాడుకోవాలని తెలుగు భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, ఉపాధ్యాయులు భారతి ,జ్యోతి,దిందప్ప, పద్మావతమ్మ, వాలంటీర్ శ్రావణి,సోఫి విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ పై చర్య తీసుకోవాలి సిపిఐ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలో ఔట్సోర్సింగ్ మహిళా కార్మికుల పట్ల ప్రిన్సిపల్ అనుచిత వైఖరి పై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఎండవేడికి స్పృహ తప్పి పడిపోయిన మహిళా కార్మికురాలు పి సుజాతను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మాట్లాడారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఔట్సోర్సింగ్ మహిళా కార్మికులు పనిచేయడం లేదని నింద వేసి ప్రిన్సిపల్ విధులకు రానీయ లేదన్నారు. అబండాలు సరికాదని విధులలోకి వస్తామని ప్రాధేయపడిన కనికరించలేదన్నారు. కనికరించి పిలుస్తారేమోనని ఆసుపత్రి గేటు వద్ద ఎండలో వేసి చూసారన్నారు. పి సుజాత అనే మహిళా కార్మికురాలు ఎండ తీవ్రతకు స్పృహ తప్పి పడిపోగా అంబులెన్స్లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. తమపై నిందలను జీర్ణించుకోలేక కన్నీరు మున్నీరుగా సుజాత విలపిస్తోందన్నారు. తక్షణం ఐదుగురిని విధుల్లోకి తీసుకోవాలని, ప్రిన్సిపల్ వేధింపుపై ఉన్నతాధికారుల ఎవిచారణ జరిపి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కళాశాల వద్ద ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## భద్రత కట్టు దిట్టంపై పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వనపర్తి జిల్లాలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అందులో భాగంగా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా శుక్రవారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ భద్రతా చర్యల్లో భాగంగా సభా స్థలాన్ని, వాహనాల పార్కింగ్ స్థలాలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులకు క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన భద్రతాపరమైన పలుసూచనలు చేశారు. అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనే ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రోటోకాల్ నిబంధనలు పాటించి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీతో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ కొత్తకోట ఎస్సై, ఆనంద్ ఉన్నారు.

# గణిత మాస్టర్‌గా జిల్లా కలెక్టర్..

**- వంట ఏజెన్సీలు విద్యార్థులకు పౌష్టికారంతో కూడిన భోజనం అందించాలి...**

**- భవిత కేంద్రంలో చిన్నారి బాల బాలికలకు స్పీచ్ తెరపి. ఫిజియోథెరపీ సేవలు చక్కగా నిర్వహించాలి...**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి..**







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు గణితం పై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు గణితంలో లెక్కలను పరిష్కరించిన విద్యార్థులకు చాక్లెట్లను అందజేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి, అత్యుత్తమ ఫలితాలు సాధించి తాము చదివిన పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చదువుకోవడానికి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని చెప్పారు. గురువారం నిర్వహించిన వార్షికోత్సవానికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా గణితం పై కొన్ని ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టారు. సరైన విధంగా గణిత సమస్యలను పరిష్కరించిన విద్యార్థులకు చాక్లెట్లు అందజేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటగది నిర్మాణానికి సంబంధించి ఈ డబ్ల్యు ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ పనుల పూర్తి చేయడానికి అంచనాల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ : భవిత కేంద్రంలోని బాలబాలికలకు ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో చక్కగా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. స్థానిక కేడిఆర్ నగర్ లోని మండల విద్యాధికారి కార్యాలయంలో భవిత (ప్రత్యేక అవసరాల బాల బాలికల జిల్లా వనరుల కేంద్రం) కేంద్రం ను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. భవిత సెంటర్లో ఉన్న చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు పంపడానికి అన్నిరకాలుగా అవసరమైన విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాల బాలికలకు ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో శిక్షణ అందించి ఇతర పిల్లలతో సమానంగా విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాలకు స్పీచ్ థెరపీ కి సంబందించిన పరికరాలు అందిస్తానని కలెక్టర్ చెప్పారు. ఫిజియోథెరపీకి సంబంధించి వైద్య శాఖ నుంచి థెరపిస్టును పిలిపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు యుగంధర్, శేఖర్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, భవిత కేంద్రం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మాతృభాష సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- వికాస తరంగిణి ప్రతినిధి పాపిశెట్టి అశోక్ కుమార్**



**లింగాల, మేజర్ న్యూస్:** మాతృభాష ప్రాముఖ్యతను వివరించి ప్రోత్సహిస్తూ సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వికాస తరంగిణి ప్రతినిధి పాపిశెట్టి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాలలోని హైస్కూల్ లో వికాస తరంగిణి ఆధ్వర్యంలో మాతృభాష పరిరక్షణ లక్ష్యంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష అని అది సహజంగా అబ్బుతుందని అప్రయత్నంగా వస్తుందన్నారు. అమ్మ మాటే మాతృభాష అని అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలన్నారు. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదని అయితే వాటి ప్రభావం మాతృభాష పడకుండా చూసుకోవాలన్నారు. మాతృభాషను కాపాడుకోవాలని అన్నారు. ప్రముఖ గాయకులు మల్లికేడి పాండు పాడిన పాటలు, స్థానిక కోదండరామస్వామి ఆలయం అర్చకులు దారూరి రామాచార్యుల, సంకీర్తన పరులు పందిరి జంగయ్య ఆలపించిన సంకీర్తనలు అలరించాయి.రామాచార్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం కొండయ్య, వికాస తరంగిణి వెంకటేష్,శివాచారి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ ఓబీసీ మోర్చా కమిటీని ఎన్నుకున్నారు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ సమక్షంలో పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు నల్లబోతుల రవికుమార్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ ఓబీసీ మోర్చా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా దాసర్ల రవి గన్నోజు శ్రీకాంత్ జాగిని పవన్ కపిలవాయి హర్ష ప్రధాన కార్యదర్శులుగా రొయ్యల రవి కుంచెల చంద్రశేఖర్ కార్యదర్శులుగా మిడ్జిల్ అనిల్ కుమార్ పుత్తోజు రాఘవేంద్ర చారి ఉండెకోటి కోటి నాగరాజు క సహాయ కార్యదర్శులుగా నారాయణదాసు అనిల్ కుమార్ డి సతీష్ నవీన్ కుమార్ ను నియమించినట్లు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు నల్లబోతుల రవి తెలియజేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్క నాయకుడు రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీలో 33 వార్డులలో భారతీయ జనతా పార్టీ కాషాయ జండా ఎగిరే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఆరు గ్యారెంటీల మాటున అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను గడపగడపకు తిరిగి తెలియజేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేసి బిజెపికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసే విధంగా కారిక్షేత్రంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## రాచాలను కలిసిన ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ నీ ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈమేరకు శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాచాలను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో నియమించినటువంటి త్రిమెన్ కమిటీ ఇప్పటి వరకు ఇంకా కొనసాగుతూనే ఉందని, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు.కావున తమ సమస్యలపై దృష్టి సారించి ఉమ్మడి జిల్లా వారిగా కాకుండా కొత్తగా ఏర్పడిన జిల్లాల వారిగా త్రీమెన్ కమిటీ నియమించే విధంగా కృషి చేయాలని రాచాలను కోరారు. దీనిపై స్పందించిన రాచాల యుగంధర్ గౌడ్ దూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు పీవీ లక్ష్మీకాంతాచార్యులు, ప్రధాన కార్యదర్శి ఎం రవీందర్రావు, ఎం బాల లింగయ్య, ఉమ్మడి కార్యదర్శి జోషి శ్రీధర్, జూరాల రవి,వెంకోబా, గాంఢ్ల రవి, మహేష్, చక్రవర్తి, చంద్రశేఖర్ జ్ఞానేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే దంపతులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో నాలుగు రోజుల పాటు శ్రీశైలం వెళ్ళు భక్తులకు శివశ్వములకు నిత్యాన్నదానం ఏర్పాటు చేసిన తుడి మెగరెడ్డి ఎమ్మెల్యే మరియు మన్సూర్ వారి బృంద%శీ% వారికి ఎమ్మెల్యే కి పూర్ణ కుంభంతో ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి స్వాగతం పఅర్చకులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి దంపతులకు సన్మానం చేసి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని కోరారు. వారుదేవస్థానం అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు వారికి వారి కుటుంబానికి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటూ వారికి వారి కుటుంబానికి చైర్మన్ బీరం మాధవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పవన్, దేవాలయ సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## నూతన కారును ప్రారంభించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపల్లి గ్రామంలో దేపల్లి జంగయ్య నూతన కొనుగోలు చేసిన కారు లాంచ్ సందర్భంగా, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభం చేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరామర్శించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఆగ్రహారం పొట్లపల్లి గ్రామనికి చెందిన బుక్‌కీపర్ ఎర్రోళ్ల గీత గుండెపోటుతో మృతిచెందిగా ఆమె భౌతికదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులని పరామర్శించి, ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అధ్యక్షులు బచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,మాజీ ఎంపిపి హన్మగళ్ల నర్సింహులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ధరూర్ బుడ్డ చంద్రశేఖర్ రెడ్డి పార్థివదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలం కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ధరూర్ బుడ్డ చంద్రశేఖర్ రెడ్డి గుండెపోటు తో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే సతీమణి వెంట మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి,జములమ్మ ఆలయ డైరెక్టర్ రాధమ్మ, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్, నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళులు అర్పించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బుడ్డ చంద్రశేఖర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు విషయం తెలిసిన వెంటనే వారి స్వగృహానికి వెళ్లి,ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి. శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,శ్రీ రాములు, తిరుమలేష్, అబ్రహం, ముని మౌర్య, రవీందర్ ,మరియు తదితరులు ఉన్నారు.

## నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో 99 ప్యాకేజీ కెనాల్ క్రింది రైతు లపై కక్ష సాధింపు



**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గంలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రింద నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా రైతులు పండించే పంటలను సాగునీటి అవసరాలను తీర్చడానికి 99 ప్యాకేజీ కెనాల్ క్రింద చింతరేవుల, చిన్నపాడు, పార్చర్ల, సోంపురం,గోనుపాడు తదితరులు గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు సాగునీరు అందల్సి ఉండగా ప్రస్తుతం అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.వేసవి కాలం సమీపిస్తుండటంతో సాగునీరు అందక చేతికొచ్చిన పంటలు వరి, మొక్కజొన్న, సెనగ తదితర పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రజాప్రతినిధులు, అధికారులు కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారని వెంటనే సాగునీరు అందించి పంటలను కాపాడాలని కోరుతున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించారు. ప్రధాన ఉపాధ్యాయులుగా సుహాన సిద్ర వ్యవహరించారు. కలెక్టర్గా శివలీల, జాయింట్ కలెక్టర్ భావ్యశ్రీ, జెడ్పి సీఈఓ నవిత, ఎంఈఓ గా విమోచన్ వ్యవహరించారు.

## నూతన ఏపీఎం ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలానికి ఇటీవల బదిలీ పై వచ్చిన ఏపీఎం తిరుపతి రెడ్డి కి శాలువా కప్పి స్వాగతం పలికిన మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు బక్షి హనుమాన్ రావు, నెలివిడి కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కొండన్నయాదవ్ , మారుతి, ఈశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నత అధికారులు ఆదేశానుసారం గోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై నరేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేశారు డ్రంక్ అండ్ డ్రైవ్, ఆర్ సి డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు హెల్మెట్ కలిగి ఉండాలని వానదారులకు సూచించారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ఇచ్చినచో తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొన బడునని ఎస్సై తెలిపారు.

## మానవత్వం చాటుకున్న శివరాజ్ పాటిల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రోడ్డు పై ప్రయాణిస్తూ క్రిందపడి పొయినా వారి పట్ల బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ మానవత్వం చాటుకున్నారు. మహా కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పుణ్యస్నానాలు ఆచరించి తిరుగు ప్రయాణంలో శుక్రవారం మధ్యప్రదేశ్ బాజల్పూర్ వద్ద ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఆకస్మికంగా రోడ్డపై అదుపుతప్పి కిందపడి పొయినా వ్యక్తులను చూసి శివరాజ్ పాటిల్ తన వాహనాన్ని ఆపి వారికి సహాయం అందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆయన చూపిన చొరవకు పలువురు ప్రయాణికులు ప్రశంసించారు.

## ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ వితరణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎంపీయుపిఎస్ రుద్ర సముద్రం పాఠశాల హెడ్మాస్టర్ హేమలత అంకుర్ యస్ ఏ సాంఘిక శాస్త్రము తన పాఠశాలకు మధ్యాహ్న భోజనం కార్మికుల కోరిక మేరకు వంట గ్యాస్ సిలిండర్, స్టవ్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్ ప్రహల్లాద, ఆంజనేయులు, మంజులత, వరుణ్ కుమార్, ప్రమీల, దివ్య జ్యోతి,మధ్యాహ్న భోజన కార్మికులు రీహన బేగం,అంజమ్మ, స్కావెంజర్స్ నర్సిములు సావిత్రి తదితరులు ఉన్నారు.

## గుండె పోటుతో మృతి



**కోస్గి మేజర్ న్యూస్ :** కోస్గి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న మహబూబియా మస్జిద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖదీర్ పాషా గుండెపోటు తో మరణించాడు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కు వెళుతు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న జడ్పీ సీఈవో యాదయ్య...

### నారాయణపేట జిల్లా కు బదిలీ అయిన సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా జెడ్పి సీఈవో ఏ యాదయ్య పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ ఏ సీ ) స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నారాయణపేట జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో జెడ్పి సీఈఓ యాదయ్య కు వనపర్తి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కలెక్టర్ గా యాదయ్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన కావలి బాలకృష్ణయ్య (50) మృతి చెందడంతో ఆ కుటుంబాని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ పరామర్శించి ఓదార్చి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం కింద అందజేశారు ఈ కార్యక్రమంలో కావలి కృష్ణయ్య ఏష మోని శేఖర్ చిక్కుంద్ర లక్ష్మయ్య రాచాల శ్రీనివాసులు గౌడ్ మాసయ్య రాములు దామోదర్ తదితరులున్నారు.

## వెల్టూర్ ఉన్న పారిశ్రామిక సహకార సంఘాన్ని బలోపేతం చేసుకుందాం... ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి...



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వెల్టూర్ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో రగ్గులను తయారుచేస్తున్న చేనేత కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడారు ఈ పారిశ్రామిక సహకార సంఘంలో తయారైన రగ్గులకు తుది మెరుగులు ఇక్కడ ఇవ్వలేకపోతున్నామని దానికోసం హర్యానా వెళ్లవలసి వస్తుందని సంఘం చైర్మన్ వెంకటేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అందుకు సనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫినిషింగ్ యూనిట్ ఏర్పాటు కోసం నివేదికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి యూనిట్ మంజూరి కోసం ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు కార్మికుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో డి సి సి బి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య ఎస్సై బి నరేష్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలకపల్లి మండలం పరిధిలోని ఆలేరు గ్రామంలో చోటుచేసుకుంది. తెలకపల్లి ఎస్సై బినరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు గ్రామానికి చెందిన బాషమోని యాదగిరి కి 4 సం. ల క్రితం పెద్దముద్దునురు గ్రామానికి చెందిన పిట్టల శివలీల తో వివాహం జరిగినది. వారికి ఒక్క కుమారుడు మరియు ఇద్దరు కుమార్తెలు (కవలలు) సంతానం కలరు. గత కొంత కాలంగా యాదగిరి వేరే స్త్రీ తో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నందున ఇరువురి కి గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయం మనసులో పెట్టుకుని గురువారం తేది. 20-02-2025 రోజు రాత్రి 10:30 గం. ల సమయం లో శివలీల ఆలేరు లో తమ ఇంటి లో చీర తో సీలింగ్ ఫ్యాన్ కి ఉరివేసుకుని చనిపోయినది. ఈ విషయం లో శివలీల తండ్రి పిట్టల యాదగిరి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలకపల్లి ఎస్ఐ బినరేష్ తెలిపారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను పట్టుకున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున టీఎస్-06-యుబి-9382,నెంబర్ గల టిప్పర్ అనుమతి లేకుండా, ఉదండాపూర్ డ్యామ్ నుంచి కొల్లూరు గ్రామానికి ఇసుకను తరలిస్తున్న,అంబటపూర్ గ్రామం,జడ్చర్ల మండలనికి చెందిన తనేం రాజు అనే వ్యక్తిని,పోలీస్ కానిస్టేబుల్ భాస్కర్,హోమ్ గార్డ్ శెట్టి నాయక్ లు,అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.తనేం రాజుపై చట్టప్రకారం కేసు నమోదు చేశామని,ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఎస్ఐ విక్రమ్ హెచ్చరించారు.

## జాతీయ సివిల్ సర్వీస్ క్రికెట్ టీం కు ఎంపికైన మండల ఉపాధ్యాయుడు

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిజాంబాద్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయుడు పల్లేటి దినేష్ కుమార్ జిల్లా తరపున రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ క్రికెట్ టీంకు ఎంపిక కావడం జరిగింది. వచ్చే నెల 14 నుండి 26 వరకు ఢిల్లీలో పోటీల్లో పాల్గొనవలసి ఉన్నది. మండల ఉపాధ్యాయుడు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనందున శుక్రవారం మండల విద్యాధికారి మురలీ మోహనా చారి మండల ఉపాధ్యాయులు దినేష్ కుమార్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.



# జిల్లా ప్రజలను నిరుత్సాహ పరిచేలా సీఎం పర్యటన..!!

**- మూడు మండలాల ప్రకటన ఉసే లేదు...**

**- రైతులకు పట్టాలు కల్పిస్తామని హామీ మర్చిపోయారు...**

**- నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతలకు భూ సేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్..**

**- గత ప్రభుత్వాన్ని విమర్శించడానికి మొత్తం సభ సమయం**

**- జి వెంకట్రామిరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి**




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రజా పాలన ప్రగతి పాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు నారాయణపేట జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేయడం జరిగింది. కానీ జిల్లా ప్రజలకు ఈ పర్యటన ఉపయోగకరంగా లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. యధావిధిగా గత ప్రభుత్వాన్ని విమర్శించడమే తప్ప ఎక్కడా కూడా ప్రజా సమస్యలపై పనికి వచ్చేలా మాట్లాడలేదని అన్నారు. విమర్శలలు ఎక్కువ సమయము కేటాయించారని అన్నారం. నారాయణపేట జిల్లాలో విద్యా వ్యవసాయ వైద్య రంగంలో చాలా సమస్యలున్నాప్పటికి జిల్లా ప్రజలకు ప్రతిపక్ష పార్టీలకు ప్రజా సంఘాలకు నిరాశని మిగిలింది అన్నారు. జిల్లాలో చాలామంది రైతులకు భూమి పట్టణ లేక ఇబ్బందులు పడుతున్నారు. కంసాన్ పల్లి గ్రామ రైతులకు భూమి పట్టా లు కలిగిస్తామని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మాట ఇచ్చినప్పటికీ అట్టి రైతులకు నిరాశని మిగిలింది ఎక్కడ కూడా స్థానిక ఎమ్మెల్యే నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ఈ ప్రస్తావన రాలేదు నారాయణపేట కొడంగల్ భూసేకరణ విషయంలో రైతులకు 10 నుంచి 20 లక్షలు ఎకరానికి కేటాయిస్తామన్నారు కానీ యూపీఏ ప్రభుత్వంలో వచ్చినటువంటి భూ సేకరణ చట్టాన్ని అమలుపరుస్తామని మార్కెట్ ధరకంటే మూడింతలు కేటాయించి భూమి కోల్పోతున్న రైతులకు నష్టరిహారం కల్పిస్తామని ఏక్కడ కూడా చెప్పలేదు అన్నారు. జిల్లాలో భూముల ధరలు ఏ మూలన ఉన్న ఎకరం భూమి మార్కెట్ విలువ దాదాపు 40 నుంచి 50 లక్షలు ఎకరం పలుకుతుంది. భూసేకర చట్టం అమలు ప్రకారమే ప్రకటించాలని సిపిఎం పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో విద్య రంగానికి సంబంధించి పీజీ బీఈడీ మహిళ డిగ్రీ ఐ టీ ఐ కళాశాలలు జిల్లా కేంద్రంలో ఒక్కటి కూడా లేదు వీటి గురించి మాట్లాడకపోవడం చాలా విడ్డూరమని అన్నారు. అలాగే జిల్లాలో ముఖ్యంగా మూడు మండలాల ఏర్పాటు చేస్తామన్న హామీ పై ఎక్కడ కూడా ప్రస్తావించలేదు జిల్లా ప్రజలకు నిరాశని మిగిలింది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ బలరాం కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బి.రాము పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్**

**- సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి.**




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పూర్తిగా జిల్లా ప్రజలకు నిరాశ కలిగించింది అని అన్నారు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము డివిజన్ కార్యదర్శి కాశీనాథ్. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వారు ఇచ్చిన హామీలు ముఖ్యంగా మండలాలు కోటకొండ గార్లపాడు కాన్ కుర్తి లను మండలాలుగా ప్రకటిస్తారని ఎంతో ఆత్రుతగా ఎదురు చూసిన ప్రజల కు నిరుస్తానికి గురై. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే హామీ ఇచ్చిందో హామీలను విస్మరిచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా గత రెండుసార్లు నారాయణపేట జిల్లా కేంద్రానికి వచ్చి పిసిసి అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి హోదాలో అప్పుడు మండలాలు ప్రకటిస్తామని అప్పుడు హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు. ఇప్పుడు కూడా అదే రకమైన పర్యటన చేసి నారాయణపేట జిల్లా ప్రజలను మోసం చేశారని అన్నారు. సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో జనవరి 16 17 18 తేదీల్లో కోటకొండ ను మండల కేంద్రంగా ప్రకటించాలని జరిగిన ధర్నాల్లో స్థానిక ఎమ్మెల్యే పర్నిక రెడ్డి గారు . మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ధర్నా శిబిరానికి హాజరై మెడికల్ కాలేజ్ ఇనాగ్రేషన్ సందర్భంగా కోటకొండ ను మండలగా ప్రకటిస్తామని స్పష్టమైన హామీని ఇచ్చారు. నేడు హామీని తుంగలో తొక్కి ముఖ్యమంత్రి పర్యటన వారి రాజకీయాలబ్ధి పర్యటనగా చేసుకున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అన్నీ అర్హతలు ఉన్నా కోటకొండ గార్లపాడు గ్రామాలను మండలంగా ప్రకటిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం . గత ప్రభుత్వం ఎస్ఆర్ రెడ్డి లాగానే మీరు కూడా వ్యవహరిస్తున్నారు అన్నారు. కాబట్టి ఇప్పటికైనా అన్ని అర్హతలు ఉన్న కోటకొండ గార్లపాడు కాన్కుర్తి గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని లేనిపక్షంలో తీవ్ర ఉద్యమాలు తప్పవని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి గారు బహిరంగ సభలో మాట్లాడుతూ ఎక్కడ జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యంగా కొడంగల్ ఎత్తిపోతలకు సంబంధించి రైతులు ఆందోళన చెందుతున్న వారి గురించి చెప్తారని రైతులకు శుభవార్త ఏదైనా చెప్తారేమో అని ఎదురు చూశారు అన్ని రాజకీయ ప్రకటనలే చేశారు తప్ప జిల్లాకు కావాల్సిన ప్రజలు ఎదురుచూస్తున్న హామీలను విస్మరించారని అన్నారు. అలాగే నారాయణపేట జిల్లాను వలసల జిల్లాలుగా పేరు ఉంది. దాని మారుస్తాను అని అన్నారు కానీ మీరు ముఖ్యమంత్రి అయిన తర్వాత నారాయణపేట జిల్లాలో వలసలు ఆగాయా? నివారించారా అని ప్రశ్నించారు?. అలాగే కొడంగల్ నారాయణపేట రెండు కళ్ళలాంటివి అని చాలా సందర్భాల్లో జిల్లా పర్యటనలో ప్రతిసారి చెప్తుంటారు. కానీ కొడంగల్ ప్రాంతంలో కాడా ఏర్పాటు చేశారు. మరి నారాయణపేటలో ఎక్కడ? అని ప్రశ్నించారు. ఏది ఏమైనా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన పూర్తిగా రాజకీయ లబ్ధి లాగానే ఉంది తప్ప నారాయణపేట అభివృద్ధికి కావలసిన అభివృద్ధి పర్యటన కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు యాదగిరి కాలేశ్వర్ . డివిజన్ నాయకులు హాజీ . వెంకట్ రాములు. పిడీస్ యు జాతీయ నాయకులు రామకృష్ణ. అధ్యక్షులు ఎస్.సాయి పాల్గొన్నారు.

# చిన్నదర్పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

**- డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణి**



**పాలమూరు మేజర్ న్యూస్:** చిన్నదర్పల్లి ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో రూపొందించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను శుక్రవారం మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ కేవలం మన మహబూబ్ నగర్ విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పదవ తరగతి విద్యార్థుల ఉద్దేశించి రూపొందించిన్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను మరోసారి రివిజన్ చేస్తే సరిపోతుందన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలని సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సిఎంఓ బాలు యాదవ్, ప్రధానోపాధ్యాయులు శైలజ,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, యాదయ్య యాదవ్, యం. నాగరాజు యాదవ్, రమేష్ యాదవ్, రవి నాయక్ , యాదగిరి నాయక్, ఆంజనేయులు, శేఖర్ పాల్గొన్నారు.

# విద్యుత్ గతంతో పాడిన మృతి

### సుమారు 80 వేల విలువ చేసే పాడిగేదే మృతి రైతు దిగాలు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మేత చేయడానికి వెళ్లిన ఓ పాడి గేదె ప్రమాదవశతు విద్యుత్తు తీగలకు చుట్టుకొని మృతి చెందినది స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామానికి చెందిన ఎర్ర అంజిలమ భర్త రాములు పాడి గేదెలును పెంచుకొని పాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇదే తరుణంలో గురువారం కూడా తన పొలంలో సాయంత్రం గేదెలను కట్టివేసి ఇంటికి వెళ్లారు. రాత్రి వేళలో తాడు తెంపుకొని గేదె పక్క పొలంలో మేత మేడానికి వెళ్లి ప్రమాదవశత్తు బోరు స్టార్టర్ దగ్గర వైర్లక చుట్టుకుని విద్యుత్తు షాక్ తో అక్కడే మృతి చెందినది అప్పు చేసి గేదెలను కొనీ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తపరిచారు సుమారు 80 వేల విలువ చేసే పాడి గేదె మృతి చెందడంతో మహిళా రైతు బోరున విలపిస్తున్నార. విద్యుత్ అధికారులు ఎలాగైనా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## యు పీ ఎస్ విధానానం వల్ల ఉద్యోగుల ఆర్థికభద్రతకు ముప్పు

## యుపిఎస్ పై యుద్ధం మొదలైంది.

### సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి

### జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎం చంద్రకాంత్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ లోని అన్ని డిపాట్మెంట్ లలో గురువారం యూపీఎస్ పై యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ ,ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మార్చ్2న ఉద్యోగ ఉపాధ్యాయుల తో హైదరాబాదులో యుపిఎస్ పై యుద్ధభేరి ధర్నా చౌక్ కేంద్రంగా నిరసన కార్యక్రమం ఉంటుందని కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి,కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇంచార్జి గడ్డం వెంకటేష్,జిల్లా కోశాధికారి రాఘవేంద్ర , అసోసియేట్ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, జిల్లా బాధ్యులు కృష్ణ కుమార్ గౌడ్, కర్నాయ, జ్ఞానేశ్వర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, రాకేష్ వివిధ డిపార్ట్మెంట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో నేనున్నానంటు చేయూత అందించిన మిడ్జిల్ ప్రెస్ క్లబ్ పత్రిక విలేకరులు

### - తోటి పాత్రికేయ మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన సూర్య వెలుగు దిన ప్రతిక పాత్రికేయుడు చెన్నకేశవులు తండ్రి పాపయ్య గురువారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీయూడబ్లుజే ఐజేయూ పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో చెన్నకేశవులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 13 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు మేడిపల్లి బాల్ రెడ్డి, టీయూడబ్లుజే ఐజేయూ జిల్లా కోశాధికారి, మిడ్జిల్ మండల అధ్యక్షుడు ఎన్ం మహేష్ కుమార్, పాత్రికేయులు రాఘవేందర్ రెడ్డి, శ్యాముల్ సుందర్ చారి, బరిగెల శ్రీనివాసులు, రాజేష్, నిస్సార్, మారేపల్లి శ్రీనివాసులు, సత్యనారాయణ గౌడ్, మల్లేష్, యండి .నిరంజన్,అశోక్, ఎల్మశెట్టి శ్రీనివాసులు, బాల నారాయణ, శ్రీను నాయక్, నందం, రమేష్, రవి, పరంజ్యోతి, భీంరాజ్, విజయ్ లతో పాటు తదితరులున్నారు. మిడ్జిల్ వ్యాపార సంఘం ఆద్వర్యంలో తోటి వ్యాపార సంఘ సభ్యులు చెన్నకేశవులు తండ్రిగారైన పాపయ్య అకాలమరణం. విషయం తెలుసుకున్న మిడ్జిల్ వ్యాపార సంఘం . సంఘం తరపున ఐదువేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపార అధ్యక్షులు గంజి కృష్ణ ,గంజి శేఖర్,శ్రీనివాసులు ,మామిడిమాడా శ్రీను , అశోక్ ,మాసయ్య ,వ్యాపార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మను, అమ్మభాషను ఎప్పటికీ మరవద్దు" - జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సత్యసాయి సేవా మందిరంలో ' తెలంగాణ తెలుగు సబ్జెక్టు ఫోరం మరియు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రమేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ అమ్మను,అమ్మ భాషను మరువకూడదని మాతృభాషలో మాట్లాడుట వలన భావ వ్యక్తీకరణ చక్కగా చేయగలుతారని, ప్రతి విదార్థి తెలుగు రాయడం,చదవడం తప్పనిసరి నేర్చుకోవాలని, అందరు తెలుగు ఉపాధ్యాయులు తెలుగు బాషా కొరకై విశేషకృషి చేయాలని %ణజూ% కోరారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష మహోన్నతమైనదని ఎందరో కవులు భాషను సుసంపన్నంచేశారని వారి పరంపరను అలాగే కొనసాగించాలని కోరారు. పండిత పరిషత్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుంచే పిల్లలో సృజనాత్మక శక్తిని పెంపొందిస్తూ కవులుగా, రచయితలుగా తీర్చిదిద్దుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించాలని కోరారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పరీక్షలో ప్రథమ బహుమతి:(1) కే భారతి జడ్పిహెచ్ఎస్ శిరసవాడ2. ఏం లావణ్య కేజీబీవీ పదర ద్వితీయా బహుమతి:1. జి మేఘన కేజీబీవీ బిజినపల్లి తృతీయా బహుమతి:1. కే గాయత్రి జడ్.పి.హెచ్.ఎస్ సిరిసవాడ నగదు బహుమతి, మెమొంటో, ప్రశంసాపత్రం అందజేశారు జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో %=ఖ్రూ% నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు కార్యక్రమంలో ఏ ఎం ఓ కురుమయ్య, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, హెచ్ఎం సురేఖ, తెలుగు సబ్జెక్ట్ ఫోరం అధ్యక్షులు మల్లెకేడి రామోజీ, కార్యదర్శి గౌరోజు వెంకటేశ్వర్లు, %=ఖ్రూ% అధ్యక్షులు విజయకుమార్, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, %=ఖ్రూ% రాష్ట్ర కార్యదర్శులు చెనమోని లక్ష్మయ్య,భాస్కరా చారి,క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు వాస రాఘవేందర్, కార్యదర్శి ప్రసాద్, సత్యసాయి సేవా సమితి ఛైర్మన్ ఎలిమె ఈశ్వరయ్య, కోఆర్డినేటర్ మంద రమేష్, మరియు తెలుగు భాషోపాధ్యాయులు %ఖ% జానయ్య, సురేందర్, జాన్య, మధుసూధన్ శర్మ , డాక్టర్ గుడేలి సీనయ్య, శేఖరయ్య, శ్రీనివాస్ గౌడ్ కోసం( సమన్వయం), సుదర్శన్ ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వేదికపై రేవంత్ రెడ్డి, డీకే అరుణ.. సీఎం జిల్లా పర్యటనలో ఆసక్తికర పరిణామం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య విమర్శల పర్వం పీక్స్ కు చేరుకుంది. ఏ చిన్న అవకాశం దొరికినా అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు బీజేపీ నేతలు పంచ్ డైలాగులతో విరుచుకుపడుతున్నారు. ముఖ్యమంగా సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీ డీకే అరుణకు మధ్య రాజకీయ విభేదాలు అందరికీ తెలిసిందే. సందర్భం వస్తే ఇరువురు నేతలు ఒకరిపై మరొకరు విరుచుకుపడుతూ రాజకీయాన్ని మరింత ఆసక్తిగా మారుస్తుంటారు. అటువంటిది ఈ ఇరువురు నేతలు ఇప్పుడు ఒకే వేదికను పంచుకోవడం, సరదాగా ముచ్చటించుకోవడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారంనారాయణపేట జిల్లాలో పర్యటించారు. అప్పక్ పల్లేలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ప్రారంభించారు. అనంతరం అక్కడి మహిళా సమాఖ్య సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదికపై రేవంత్ రెడ్డితో పాటు ఎంపీ డీకే అరుణ, మంత్రి సీతక్క తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, డీకే అరుణ సరదాగా మాట్లాడుకోవడం ఆసక్తిగా మారింది. రేవంత్ వర్సెస్ డీకే: పాలమూరు రాజకీయాల్లో రేవంత్ రెడ్డికి, డీకే అరుణకు మధ్య పొలిటికల్ విభేదాలు ఏ రేంజ్ లో కొనసాగుతాయో రాజకీయాలపై ఏ మాత్రం అవగాహన ఉన్నవారికైనా తెలుస్తుంది. ఇరువురు ఫైర్ బ్రాండ్ ల మధ్య చాలా కాలంగా రాజకీయ విభేదాలు కొనసాగుతున్నాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక కూడా అదే పరిస్థితి కొనసాగుతున్నది. గత లోక్ సభ ఎన్నికల ప్రచారంలో సీఎం హోదాలో రేవంత్ రెడ్డి, మహబూబ్ నగర్ బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణ మధ్య మాటల తూటాలు పేలాయి. ఆ తర్వాత ప్రభుత్వ నిర్ణయాలపై డీకే అరుణ రేవంత్ రెడ్డిపై ఘాటు పదాలతో విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఉప్పు నిప్పుగా ఉన్న ఈ ఇరువురు నేతలు తాజాగా నారాయణపేట జిల్లా పర్యటనలో సరదాగా కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

# దేవరకద్ర .కౌకుంట్ల మండల జర్నలిస్టుల సంఘం. నూతన కమిటీ ఎన్నిక





**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర, కౌకుంట్ల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సంఘం గౌరవ అధ్యక్షులు. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాజశేఖర్. ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి .ఎల్లా స్వామి, ప్రచార కార్యదర్శి ప్రాణేశ్ చారి, ముఖ్య సలహాదారుడు శ్రీనివాసులు, కోశాధికారి గా ఎండి యాకుబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటు పడతానన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను ,అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చినా, అన్యాయం జరిగిన మనందరం కలిసికట్టుగా పని చేసుకుందామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేందర్ గౌడ్, ఎండి షఫీ, రఘువీర్, నరేష్ ,సంతోష్, మల్లేష్ ,ప్రశాంత్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే




**పాలమూరు మేజర్ న్యూస్ :** రెడ్ బుక్ డే ను పురస్కరించుకొని శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రాములు ఆధ్వర్యంలో రాజకీయ సమీక్ష నివేదిక ,సిపిఎం 24వ మహాసభల ముసాయిదా తీర్మానాలపై ఒకరోజు అధ్యయనము, పుస్తక పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ 1848 ఫిబ్రవరి 21న మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భంగా 2020 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా రెడ్ బుక్స్ డే ను అంతర్జాతీయ వామపక్ష ప్రచురణ సంస్థలు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రపంచం అంతా సోషలిజం వైపు పయనిస్తుందని, మేధావులు ఆర్థికవేత్తలు అభ్యుదయవాదులు కోరుకుంటున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ సోవియట్ యూనియన్ కూలిపోయాక అమెరికా ప్రపంచీకరణ సామ్రాజ్యవాద విధానాలతో భారత దేశం వంటి దేశాలను దోచుకుంటుందన్నారు. అంతర్జాతీయ, జాతీయ అంశాలతో పాటు, దేశంలో ప్రజా సమస్యలు, రాజకీయ అంశాలపై భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ ప్రచురించిన అంశాలను ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, యువత, ప్రజలు అధ్యయనం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, కడియాల మోహన్, బి చంద్రకాంత్, వి పద్మ, రాజ్ కుమార్, వేణుగోపాల్, విష్ణు, సురేష్ ,కార్తీక్ ,ప్రవీణ్ మాణిక్యం రాజు, జనార్ధన్ ఖాజా మైనుద్దీన్, ఖయ్యూం పాల్గొన్నారు.



## త్వరితగతిన అపార్ ప్రక్రియను పూర్తి చేయాలి

### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అపార్ యాప్లో విద్యార్థుల వివరాల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కోమటికుంట, జిలుగుపల్లి, దత్తారం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు,కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో అపార్ కార్డ్ (అటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) గుర్తింపు కార్డు అందుబాటు లోకి రానుందని తెలిపారు. 'వన్ నేషన్- వన్ ఐడీ' పేరుతో 17 అంకెలుండే ఈ కార్డులు ఇచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోందని కాబట్టి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అపార్ ఐడి పై అవగాహన కల్పించి విద్యార్థుల వివరాలను సేకరించి అపార్యాప్లో పొందుపరచాలని సూచించారు. మధ్యాహ్నభోజనం పరిశుభ్రంగా మెనూ ప్రకారంగా విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు వంట ఏజెన్సీలకు ఆదేశించారు.

## 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టివేత

### - బిఎన్ ఫోర్స్ మెంట్ డీటి రాఘవేందర్ రెడ్డి





**చారకొండ, మేజర్న్యూస్:** వేరువేరుగా 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడిన సంఘటన చారకొండ మండలంలో శుక్రవారం చోటుచేసుకొంది. ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ రాఘవేందర్ రెడ్డి కథనం ప్రకారం పక్కా సమాచా రం మేరకు హైదరాబాద్ ఎన్ ఫోర్స్ మెంట్, టాస్కోర్స్ -2 డీఎస్పీ వెంకటేశం, సీఐ పాండరి, ఎస్ఐ లు వెంకటేశ్వర్ రావు, సాంబ శివుడు ఆధ్వర్యంలో మండలంలో ని సారంబండ తండాకు చెందిన నవీన్ తన బొలెరో వాహనంలో గోకారం, సారంబండతండా గుట్టల మధ్య 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నింపుతుండగా పట్టుకొన్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో శారదమ్మ తన ఇంట్లో ఆక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని పోలీస్టేషన్ కి తరలించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకొన్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మండల కేంద్రంలోని రేషన్ షాప్-1 లో భద్రపరిచినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ డిటీ రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఎన్ ఫోర్స్ మెంట్ డిటి ఫిర్యాదు మేరకు బోలెరో వాహనంతో నవీన్, శారదమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలంగౌడ్ తెలిపారు.

## కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

### -మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నావని మునిసిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు.జడ్చర్ల మున్సిపాలిటీ 3వ వార్డు గౌరీ శంకర్ కాలనీలో మురికి కాలువ (మోరి) పై స్లాబు నిర్మాణపు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్మన్ పాలాది సారిక ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో స్లాబ్ నిర్మాణం పనులు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సతీష్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి , రఘురాం గౌడ్, మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయకులు కోనేటి నరసింహులు, రా%శీ%మ్మోహన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలి

### - జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో ప్రస్తుత రబీ సీజన్,రానున్న వేసవిలో జిల్లాలో నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూరాల జనరేషన్ ప్లాంట్,220/132 కేవీ జూరాల సబ్ స్టేషన్,132/33 కేవీ ,33/11 కేవీ గద్వాల్ సబ్ స్టేషన్, మానిటరింగ్ సెల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి,అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యుత్ సరఫరా ఎక్కడి నుండి వస్తుంది, ఎంత మేరకు సరఫరా అవుతోంది, సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఏ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారు,ఎంత మంది సిబ్బంది విధుల్లో ఉంటారు అనే అంశాలను విద్యుత్ శాఖ ఇంజినీర్ ను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం విద్యుత్ సరఫరా, నిర్వహణ,డిమాండ్-సరఫరా అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి,ప్రస్తుత రబీ సీజన్, రానున్న వేసవిలో వ్యవసాయం, గృహాలు,ఆసుపత్రులు, పరిశ్రమలకు నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్కు అనుగుణంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ అందించడంలో ఏమైనా సమస్యలు ఎదురైతే, సంబంధిత అధికారులు తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ , తదితరులు పాల్గొన్నారు.

## నేడు వనపర్తి జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### - వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి. గోపాల్ పేట మండలాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 22 న రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వనపర్తి జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేయనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అక్కడ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమ స్థలంలో జిల్లా ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖకు సంబంధించిన స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ముగ్గురు మోడల్ రైతులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే వారికి ఆహారాన్ని అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. వ్యవసాయ మంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు ఆదేశించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఉద్యాన కళాశాల లో అవసరమయ్యే అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### - మోజర్ల ఉద్యానవన కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**పెద్దమందడి మేజర్న్యూస్ :** ఉద్యానవన కళాశాలలో అవసరం ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను తయారు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉద్యానవన కళాశాల సిబ్బందిని కోరారు. పెద్దమందడి మండలం మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు అధ్యాపకులతో మాట్లాడి ఉద్యాన కళాశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాల్సిందిగా ఎమ్మెల్యే వారికి సూచించారు కార్యక్రమంలో డి సి సి బి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ సైదయ్య, అధ్యాపకులు, జడల శంకర స్వామి, జే. శ్రీనివాసులు, షహనాజ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించిన చైర్మన్



**అచ్చంపేట మేజర్ న్యూస్:** శ్రీశైలంకు ఉత్తర ద్వారంగా వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల కార్యక్రమానికి విచ్చేయాలని ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఆహ్వాన పత్రికను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేత ఆవిష్కరించి అనంతరం మొదటి ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఉమామహేశ్వర పాలకమండలి సభ్యులు, పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757